
# మనసొంక

తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి

ఎండాకాలం! మధ్యాహ్నం ఇంటిముందు వేపచెట్టు కింద నులక మంచంపై కూర్చుని ఇంటెల్లపాదీ కబుర్లు చెప్తున్నాం. మాకు తోడుగా ఎదురింటి విమల, పక్కింటి పంకజాక్షి, వెనకింటి వెంకటేశ్వరిలు కూడా వున్నారు.

పల్లె ప్రాంతం కావడం చేత మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. గంటకోసారి గ్రామణి బస్ తిరుగుతోంది. ఉండీ వుండి పోరగాళ్ళు సైకిల్ టైర్లతో ఆడుతూ పరుగెడుతున్నారు. జనాల చిత్తడిలో వాహనాల ఒత్తిడిలో, ఊపిరి సలపనీయని నగర వీథుల మధ్య యాంత్రిక జీవితానికి అలవాటు పడిన నాకు అమమ్మగారి వూరు సదా సేద తీర్చే ప్రశాంత నిలయం లాంటిది. అందుకే వేసవి సెలవులు ఆరంభమైన మరుసటి రోజే పల్లెకి వచ్చేశాను. వేకువ జామున లేవగానే కోయిలమ్మ రాగాలు, గిలకబావి గిరగిరలు, ఎద్దుల బండ్ల చప్పళ్ళు, తొమ్మిది కాగానే సద్ది గిన్నెల్ని పుచ్చుకుని పొలాలకి వెడుతుంటే కూలివాళ్ళ కమ్మని మాటలు నాకు భలే హాయిని కల్గిస్తాయి. పట్నంలో ఈ ఆనందమెక్కడిది? కాంక్రీట్ భవనాల మధ్య కాలుష్యపు నీడలో పున్నమి చంద్రుడినైనా కనులారా చూడలేని దుస్థితిని భరిస్తూ ఎవరికి వారే యమునాతీరే అన్నట్టుగా వుండిపోవాల్సిందే! కాని ఇక్కడి ప్రేమాభిమానాలు, కలుపుగోలుతనం!



అబ్బా! పల్లెకి వస్తే ఇక పట్నం వెళ్ళాలనిపించదు. కాని వెళ్ళక తప్పదు. వెళ్ళేటప్పుడు మాత్రం నా కళ్ళు చెమ్మగిల్లుతాయి.

అమ్మమ్మకి మేమంటే ప్రాణం. సెలవులకి మనుమలు, మనుమరాళ్ళమందరం పల్లెకి రావాల్సిందేనంటుంది. కాని తమ్ముళ్ళు, చెల్లెళ్ళు కంప్యూటర్ కోర్సుల్లో జాయినైనందువల్ల ఈసారి పల్లెకి రాలేకపోయారు. నాది కంప్యూటర్ ప్రోగ్రాం అయిపోయింది. అందుకే ఎంచక్కా వచ్చేశాను. నేను బస్ దిగానో లేదో ఇక అమ్మమ్మ, తాతయ్యల హడావిడి అంతా, ఇంతా కాదు. నాకోసం అమ్మమ్మ అప్పచ్చులు చేసిపెట్టాలని సరుకు కోసం శెట్టి ఇంటికి వెళ్ళగానే, తాతయ్య వేరుశనగ కాయల్ని పీక్కురావడంకోసం పొలానికి వెళ్ళాడు. వెళ్ళిన సాయంకాలానికే వీసీఆర్ తీసుకొచ్చాడు మేనమామ. అమ్మమ్మ చెప్పినవన్నీ చేసిపెడుతోంది మేనత్త. చిన్ని, పింకి, మేనమామ కొడుకు, కూతురు, నాచుట్టూ తిరుగుతూ వుంటారు. ఏవేవో కబుర్లు చెబుతుంటారు. పనిపిల్ల బ్రహ్మరథం పడ్తోంది. పాలేరు పట్నం సొది చెప్పమని ప్రశ్నల్ని గుప్పిస్తూ వేపుకు తింటున్నాడు. అంతా నాకు ఎడారిలోంచి ఒయాసిస్సులోకి గిరాటువేయబడినట్టుగా ఆహ్లాదంగా అనిపిస్తుంది. ఆ పల్లెకి వచ్చానంటే వెళ్ళాలనిపించదు. చిన్నప్పట్నించీ ఇంతే! పల్లెకి వస్తే చాలు, వెళ్ళేముందు కళ్లు చెమ్మగిల్లుతాయి.

** ** ** ** ** ** **

తెలుగు సాహిత్యమంటే నాకు ప్రాణం. కాని ఇంగ్లీష్ మీడియం వెంట నన్ను పరుగెట్టిస్తూ...సెకెండ్ లాంగ్వేజ్‌గా హిందీ ఇప్పించారు అమ్మానాన్న. అందుకే నాకు ప్రాణమైన తెలుగు సాహిత్యాన్ని పదాల కూర్పుతో బ్రహ్మాండంగా రాయలేకపోతాను. తెలుగుని కేవలం ఒక గంట ప్రైవేటు క్లాస్ ద్వారా నేర్పించిన నా నాజూకు తల్లిదండ్రులు ఇంగ్లీష్ చదువుని హైక్లాస్ చదువుగా భావిస్తారు. నాకు మాత్రం తెలుగు మీడియంలో చదవాలని, తెలుగులో గొప్ప రచయిత్రిని కావాలని వుంది. తెలుగు అమ్మాయిని అయినప్పటికీ తెలుగులోని పదాల గూర్చి విపులంగా తెలియని దురదృష్టవంతురాలిని. తెలుగుని ఇంట్లో కాకుండా బయట కూడా మనస్ఫూర్తిగా మాట్లాడాలనిపిస్తుంది. కాని తెలుగులో మాట్లాడేవాళ్ళని ఎద్దేవా చేస్తూ వాళ్ళని పల్లెటూరి బైతులుగా చూస్తారు మా కాలేజీలో. కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లోనూ ఇదే పరిస్థితి ఎదురయ్యింది. లెక్చరర్స్‌తో క్లాస్ అవర్స్ తర్వాత మాట్లాడినా ఇంగ్లీష్‌లో మాట్లాడాలి. లేదంటే చిన్నచూపు చూస్తారు. తెలుగు గాలిని పీలుస్తూ తెలుగుని నిర్లక్ష్యం చేస్తున్నందుకు నాకు బాధగానే వుంటుంది. కాని పరిస్థితులు నన్ను శాసిస్తూ ఇంగ్లీష్ వెంట పరుగెట్టిస్తాయి.

అమ్మమ్మ గారి వూరిలో అలాంటి వాతావరణం లేదు. అంతా తెలుగుమయం. గుండెల నిండుగా గాలి పీల్చుకున్నట్టుగా వుంటుంది. సిటీలో సాయంకాలం వేళ ఆహ్లాదం కోసం పార్క్‌కి వెళ్ళినా, షాపింగ్‌కి వెళ్ళినా అసలు ఎక్కడికి వెళ్ళినా రోడ్‌సైడ్ రోమియోల వేధింపులు వెంటాడుతాయి. ఇక్కడ మాత్రం అలాంటి కల్చర్ లేదు. అందరూ స్నేహపూర్వకంగా కలసిపోతారు. సాయంకాలం వూట వాగు ఒడ్డుకి వెళ్తే పశువులను కాసే పిల్లాళ్ళు పిల్లన గ్రోవుల్ని ఊదుతూ మనసుని అదో రకమైన ట్రాన్స్‌లోకి తీసుకెళ్తుంటారు. కొందరు పిల్లలైతే గేదెలపై ఎక్కి కూర్చుని సినిమా పాటల్ని రాగం పొల్లుపోకుండా పాడ్తుంటారు. వీళ్ళకి సాధన అవసరం లేదు. మట్టిలో మాణిక్యాల్లాంటి వాళ్ళు.

అమ్మమ్మగారి వూరు వెళ్ళే అవకాశం అంటే ఏడాదికి ఒకసారి వచ్చే వసంతం లాంటిది. ఇక్కడ మనసు కొత్త చిగుళ్ళని తొడిగినట్టుగా మురిసిపోతుంది. పావురాళ్ళ కువకువల్లా దినమంతా చక్కని కబుర్లు అలరిస్తాయి. ఈరోజు అమ్మమ్మ పొలానికి వెళ్ళలేదు. తాతయ్య రచ్చబండ దగ్గరికి వెళ్ళలేదు. ఆదివారం కాబట్టి మామయ్య డ్యూటీకి వెళ్ళలేదు. పిల్లలకి స్కూల్ లేకపోయినా పక్కనున్న టౌన్‌కి వెళ్ళి సంగీతం నేర్చుకుంటున్నారు. ఈరోజు ఆదివారం కాబట్టి సంగీతం క్లాస్‌కి వెళ్ళలేదు. మొత్తానికి అందరం ఇంటి దగ్గరే వుండి హాయిగా ముచ్చట్లు చెప్పుకుంటున్నాం. అత్తయ్య నా తలలో పేలు చూస్తోంది. "ఏం పెట్టావేంటే జుత్తు ఒత్తుగా వచ్చింది!' అంటూ మాతోపాటుగా కూర్చున్న ఇరుగు పొరుగు అడుగుతున్నారు నన్ను" అంది.

"అందరికీ మల్లే కొబ్బరినూనే!"

"జుత్తు బాగుంది. అందుకే నా మనవరాలిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" తాతయ్య చిలిపిగా సరసాన్ని ఒలికించాడు.

"ఆ..పిల్లకి మొగుడు కరువయ్యాడు. నువ్వైతేవే సోర పిల్లాడివి. బాగుంటావు చేసుకో" పక్కింటి పంకజాక్షి రాగం తీసింది.

తాతయ్య చిన్నగా నవ్వాడు. రక్తం లేని శరీరం దున్నిన భూమిలా ముడుతలుపడి నవ్వినప్పుడు మరీ కుంచించుకుపోయింది.

"చేయి చూసి జాతకం చెబుతాం... జరిగింది జరగబోయేదీ వున్నది వున్నట్టుగా చెబుతాం" అంటూ అప్పుడే రోడ్డు వెంబడి చేతిలో గొడుగుతో, చంకలో తాళపత్ర గ్రంథాల్లాంటి చెక్కులలో, పెద్దగా కొప్పవేసుకుని పెద్దబొట్టు పెట్టుకున్నావిడ అరుస్తూ వస్తోంది..

నాకు జాతకాల పిచ్చి ఎక్కువ. సిటీలో కంప్యూటర్ జాతకాన్ని మాత్రమే కాదు. అక్కడితో తృప్తి చెందక ఎక్కడ 'జాతకాలు చెప్పబడును' అన్న బోర్డు కన్పిస్తే అక్కడికి వెళ్ళి జాతకాలు చెప్పించుకున్న సందర్భాలు అనేకం వున్నాయి. అంతేకాదు, పేపర్లలో వస్తుండే జాతకాల మీద మోజు పెంచుకుని డబ్బు పంపి ఉంగరాన్ని కూడా సంపాదించుకున్నాను. అయినా నాకు తృప్తి లేదు. ఎవ్వరూ నాకు అనుగుణంగా జాతకం చెప్పలేదు. అందుకే ఈమధ్య జాతకాలు చెప్పించుకోవడం మానేశాను.

"ఇట్రామ్మా!" అమ్మమ్మ పిల్చింది.

"పెద్దింటి మాలచ్చులు. సిరులమ్మ కటాక్షులు" జాతకాలు చెప్పే ఆవిడ మావైపు చూస్తూ అవే పదాల్ని పద పదే ఉచ్ఛరిస్తూ దగ్గరగా వచ్చింది.

"చేయి చూస్తే ఎంత?" తాతయ్య అడిగాడు.

"చేయి చూస్తే నాలుగు రూపాయిలు. గవ్వలేస్తే ఆర్రూపాయిలు" చెప్పిందామె.

"ఏవూరు మీది?" మామయ్య అడిగాడు.

"భద్రాచలం కొండ" కూర్చుంటూ చెప్పింది. నాకెందుకో ఆమెని చూస్తుంటే "ఈవిడేం చెబ్తుందిలే!" అన్న తేలిక భావం కలిగింది.

"మనవరాలి జాతకం చెప్పు" తాతయ్య అన్నాడు.

## మనీషా ముచ్చట్లు

తను పనిచేసిన ముగ్గురు హీరోలతో తన అనుభవాల్ని ఇలా చెప్పింది మనీషా కోయిరాలా. సన్మాన్ ఖాన్ చాలా మొరటుగా వుంటాడు. అతని పనులు కూడా మొరటుగానే చేస్తాడు. అందుకనే అతని గురించి మాట్లాడాలంటేనే భయం. అమీర్ ఖాన్ ఫ్యామిలీ టైప్. ఇక షారూఖ్ ఖాన్ అయితే పనిలో అతనికున్నంత ఏకాగ్రత ఇంకెవ్వరికీ వుండదు. అతనికి పూర్తిగా తృప్తి కలిగే వరకు వదలడు కదా!' అంది.



“ఆగవయ్యా!” తాతయ్యని అదిలింపుగా అని, “నువ్వు నాలుగు రూపాయిలడిగావు. రెండ్రూపా యలిస్తాం. ఇష్టముంటే చెప్పు!” కచ్చితంగా అంది అమ్మమ్మ.

“చెప్తాను” అంటూ ఆవిడ తాళపత్ర గ్రంథాల్లాంటి చెక్కల్ని నేలపై పరిచింది.

“ముందుకు రావే!” మడత కుర్చీలో కూర్చున్న మామయ్య నన్ను ఉద్దేశించి అన్నాడు. జడని దగ్గ రగా కొప్పేసుకుని మంచం దిగి ఆవిడ ముందుకి వచ్చి కూర్చున్నాను. తాతయ్య రెండు రూపాయిల నాణేన్ని ఆవిడ పరచిన చెక్కలపై పెట్టాడు.

“ఏం పేరు?” అడిగింది ఆమె.

“మానస” చెప్పాను.



“ఎడమ చేయిచాచు” అంది. చాచాను.

ఆవిడ నా అరచేతిలోకి తీక్షణంగా ఐదారు క్షణాలు చూసి, ఆ వెంటనే కళ్ళు మూసుకుని దీర్ఘంగా ఏదో ఆలోచించి, తర్వాత కళ్ళు తెరిచి ఏదో జపించి నా కళ్ళలోకి సూటిగా చూస్తూ చెప్పసాగింది.

“బోల్తా పడ్డావు గదా బిడ్డా! మాలచ్చిమి లాంటి దానివి. మాయదారి దోస్తానం నిన్ను మోసం జేసింద్రు: ‘పెళ్ళిజీడ’ వున్న పిల్ల అరటి పండు కొబ్బరి పెక్క ఇచ్చి నిన్ను మోసం చేసింది. దేవుడి పెసాదండా నమ్మి వలలో సిక్కుపడ్డవు...’ చెప్తూపోతోంది. అందరూ ఆసక్తిగా వింటున్నారు.

“నీ ఈడుపిల్ల నీకు దోస్తానమైన పిల్ల నీకు జీడ తగిలించింది. గుర్తుకొచ్చిందా?” అడిగింది. నాకేమీ అర్థం కావడం లేదు. అలాంటి ప్రసాదాన్ని నా ఫ్రెండ్స్ ప్రత్యేకంగా నాకెవ్వరూ ఇవ్వలేదు. అందుకే తలని అడ్డంగా వూపాను.

“బాగా గుర్తుతెచ్చుకో. పెసాదంగా నమ్మి తిన్నావు. జీడ పోవాలంటే ఆదివారరే ఎండ వూట నాలుగు రోడ్లు కలిసేదాకా నీకు జీడతియ్యాలి. నాలుగు రూపాయిలు బెట్టుకో. జీడతొలిగే పెక్క ఇస్తాను. నాలుగు పార్లు దాటి నాలుగు రోడ్లు కలిసే కాడ వేసిరా!” చివరి మాటలంటూ అమ్మమ్మ వైపు చూసింది.

“అదంతా వుండనీ గాని, పిల్లకి ఎలాంటి మొగు డొస్తాడు చెప్పు?” అమ్మమ్మ అడిగింది.

“సర్కారు కొలువున్నోడు ఒస్తాడు. వువ్వుల్లో బెట్టి సూస్కుంటాడు” చెప్పిందామె.

“చదువు ఎలా వుంటుంది?” అత్తమ్మ అడిగింది నా తరవున.

“... బాగుంది. ... జీడ తగిలింది. అన్నీ వున్నా పెళ్ళప్పుడు ఇబ్బందులు ఎదురవుతాయి. జీడ పిశామంటిది. పీడమ్మా! పీడ! ముక్కాలమ్మ తల్లి నా సెవిలో పిల్ల పోరు బెడ్తుంది” ఆమె లోతుగా తనదైన యాసలో చెబుతోంది. నేను నమ్మలేదు. నేనే కాదు. ఎవరూ కూడా నమ్మలేదు. అందుకే జాతకం మాత్రం చెప్పించుకుని పంపించాం.

ఆ మరుసటి రోజు మరో ఆవిడ వచ్చింది. చూద్దా మని అత్తమ్మ పిలిచి నా జాతకాన్ని చూపించింది. అచ్చు నిన్నటి మాదిరిగానే చెప్పింది. మూడో రోజు మరో ఆవిడని పిలిపించి చూపించుకున్నాను. అదే మాట. నమ్మక తప్పలేదు. అయినా నాకు అరటి పండు, కొబ్బరిని కలిపి ప్రసాదంగా ఎవరు ఇచ్చారో మాత్రం ఎంతకీ గుర్తురాలేదు. ఏదో.. ముఖ్యమైన విషయాలైతే గుర్తుంచుకుంటాం ఇలాంటి ప్రసా దాల్ని ఎవరు గుర్తుంచుకుంటారు? ఎవరో ఇచ్చి వుంటార్లే! ఫ్రెండ్స్ కాకపోయినా మరెవరో ఇచ్చి వుండవచ్చులే అనుకున్నాను. అమ్మమ్మ తాతయ్య అందరూ నమ్మారు. జీడ తొలగిపోవడం కోసం వంద రూపాయిలు పెట్టి ఏవేవో చెక్కల్ని కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం వేళ నాలుగు రోడ్లు కలిసే చోటుకి నన్ను తీసుకెళ్ళి వాళ్ళు చెప్పినట్టుగానే జీడ తీశారు.

అయినా అమ్మమ్మకి తృప్తి లేదు. ప్రతిరోజూ నన్ను ఉదయం, సాయంత్రం ఆంజనేయుడి గుడికి తీసు కెళ్ళి చుట్టూ ప్రదక్షిణలు చేయించసాగింది. అప్పటికీ తృప్తి కలిగినట్టులేదు. అగ్రహారం మంచి అయ్య వారిని పిలిపించి వెండి తాయెత్తు కట్టించింది. గట్టుమీద వెలసిన కొండలయ్య స్వామి దగ్గర నాపేరిట అర్చన చేయించింది. అదే కొండమీద

## ఎదురు చూస్తున్న శిల్పాశెట్టి

“ప్రస్తుతం వున్న హీరోయిన్లందర్లోనూ అన్ని కొలతలు కరెక్టుగా వున్నదాన్ని నేనే! అయినా ఛాన్సులు మాత్రం పెద్దగా రావట్లేదు. అక్షయ్‌తో పెళ్ళి తర్వాత సినిమాలు మానేస్తానని భయపడుతున్నారేమో! అలా ఎప్పటికీ చేయను. కాని నన్ను సరిగ్గా వాడుకుని హిట్లు ఇవ్వగలిగే వాళ్ళ కోసం ఎదురు చూస్తున్నాను” అంటోంది శిల్పాశెట్టి. హిట్టుమాట దేవుడెరుగు గాని కోఆపరేట్ చేస్తే వాడుకుని వదిలేసే వాళ్ళే ఎక్కువ ఈ ఇండస్ట్రీలో అని కూడా అంది.

### జూహీ మళయాళ సినిమా ముచ్చట్లు

మమ్ముట్టి, మోహన్ లాల్‌తో కలసి సురేష్ బాలాజీ చేస్తున్న మళయాళ సినిమాలో నటిస్తున్న జూహీ చావ్లా ఆ సినిమాకి ముందు వాళ్ళ పేర్లయినా వినలేదని చెప్పేసరికి యూనిట్లో అందరూ ముక్కున వేలేసుకున్నారట! అందుకే వాళ్ళ సినిమాల కేసెట్లు ఇస్తే చూసి వాళ్ళ గొప్పతనం తెలుసుకుని వాళ్ళతో కలసి నటిస్తున్నందుకు గర్వంగా వుందని ఇప్పుడు స్టేట్‌మెంట్లు దంచుతోంది.



వున్న ఓ సన్యాసి చేత మంత్రింపజేసింది. అమ్మమ్మ ఆతృతకి, హడావిడికి నాకు నవ్వొచ్చింది. "వద్దులే అమ్మమ్మా!" అంటున్నా వినకుండా ఆంజనేయుడికి నాపేరు మీద ఆకుల పూజ కుడా చేయించింది. అమ్మమ్మకు నామీద వున్న ప్రేమకి నా మనసు చలించింది.

"ఎంత ప్రేమ? ఎంతటి ప్రేమ? కన్నతల్లిని మించిన వెలకట్టలేని ప్రేమ!" ఈ ప్రేమ చిన్నప్పటి నుంచీ అనుభవమే. కాని కొత్తగా నా హృదయం ఎప్పటికప్పుడు పులకరించిపోతోంది. తన ప్రాణం మీది కంటే మామీదే అమ్మమ్మకి ప్రేమ ఎక్కువ. తన ఒంట్లో ఆరోజు నీరసంగా వున్నప్పటికీ పట్టించుకోకుండా మరోసారి నన్ను కొండలయ్య స్వామి దగ్గరకు తీసుకెళ్ళింది. దర్శనం తరువాత తిరిగి వస్తుంటే మధ్యలో ఎదురయ్యాడు వెంకారెడ్డి. పొలానికి వెళ్ళొస్తున్నట్టున్నాడు. దుస్తులనిండా మట్టి మరకలు వున్నాయి.

"యాడికి వెళ్ళొస్తున్నారు?" అడిగాడు.

"కొండలయ్య దగ్గరికి" చెప్పింది అమ్మమ్మ.

'మనుమరాలికి చూపించుకువస్తున్నావా?" అని అడిగాడు మాతోపాటుగా నడుస్తూ.

అమ్మమ్మ విషయం మొత్తంగా చెప్పుకొచ్చింది. వెంకారెడ్డి మాకు సొంత మనిషి లాంటి వాడు. అందుకే అమ్మమ్మ విషయాన్ని మరీ పూస గుచ్చినట్టుగా చెప్పుకొచ్చింది. చెప్పిందంతా విని వెంకారెడ్డి తలపట్టుకున్నాడు.

""ఏంద్రా?" అంది అమ్మమ్మ.

"ఇం వయసొచ్చీ ఆలోచించలేకపోతే ఎట్లా అత్తా?" అని. మా అన్నబిడ్డకి కూడా ఇదేమాట చెప్పింద్రు. అంతే కాదు. ఊర్లో వున్న పెళ్ళికాని ఆడపిల్లలకంతా ఇదే మాట చెప్పకు వచ్చింద్రు. అందరికీ అనుమానం వచ్చి ఆరాతీస్తే అసలు విషయం తెలిసింది" అన్నాడు.

"ఏ విషయం?" అమ్మమ్మ గొంతులో ఆతృత. నాకు కూడా ఆసక్తి పెరిగింది ఏమిటో తెలుసుకోవాలని.

"అందరూ కూడబలుక్కొని వయసులో వున్న ఆడపిల్లల్ని బోల్తాకొట్టించాలనుకున్నారు. ఒట్టి జాతకం చెబితే డబ్బులు దండిగా రాలవు కదా! జీడ అని చెప్తే ఎవరైనా బెదిరిపోయి తరుణోపాయాన్ని వెదుక్కుంటారు. అందుకు మార్గాన్నీ తామే చెప్పి మందులు, మాకులు అంటూ ఏవో రెండు చెక్కల్ని, పొడుల్ని ఇచ్చి డబ్బు లాగే ఉపాయాన్ని ఆచరణలో పెట్టారు. విషయం తెలిసి నిన్న రాత్రి నేను, కింగేరి బాలస్వామీ గాడు, నంబి నాగరాజు గాడు, పటేల్ గోస్, సర్పంచ్ పాలేరు గాడు....అందరం కలిసి వూరి బయట వున్న ఆ దొంగ బిడ్డల గుడారాల దగ్గరికి వెళ్ళాం. అప్పుడు వాళ్ళు ఇంకో కొత్త మోసం గురించి చర్చించుకుంటూ మమ్మల్ని చూసి అవాక్కయ్యారు. మేమేం దౌర్జన్యం చేయలేదు. తెల్లారేసరికి వూరు ఒదిలివెళ్ళకుంటే చంపేస్తామని బెదిరించి వచ్చాం. అంతే రాత్రికి రాత్రే గుడారాలు పీక్కుని వెళ్ళిపోయారు.." చెప్పి

"మీకు తెలీదా ఈ విషయం?' అడిగాడు.

'తెలీదు" అమాయకంగా అంది అమ్మమ్మ.

"లేకపోతే మన ఇండ్లలో పొయ్యి మీద చాయ్ గిన్నెలు దిగకముందే బయట రోడ్ల వెంబడి జాతకాలు చెప్పుతామని అరుపులు వినిపించేవి" అన్నాడు.

"అవును. ఈరోజు ఎవ్వరూ ఊళ్ళోకి రాలేదు" అంది అమ్మమ్మ.

నాకు తల తిరిగినట్టయింది. సాయం కాలపు చల్లగాలులు శరీరాన్ని మృదువుగా తాకుతోంటే ఇందాక అనుభవించిన హాయి ఇప్పుడు లేదు. నిలువునా నీరసం ఆవహించినట్టయింది. మోసాలు పట్నాల్లోనే కాదు, పల్లెల్లోనూ జరుగుతున్నాయి. నిజంగా ఎంత ధైర్యం వాళ్ళకి!? ఈ చిన్న పల్లె లోనే ఎంత మస్కా కొట్టారు? డబ్బు పోతే పోయింది కాని హాయిగా సెలవులు గడుపుదామని వస్తే పూజలు, తాయెత్తులు, మంత్రాలు తోడయ్యాయి నాకు. అందుకే వాళ్ళ మీద కోపం వచ్చింది. అందుకు తోడుగా మేం మోసపోయిన వైనానికి నవ్వొచ్చింది. అటు కోపం.. ఇటు మా తెలియనితనం పైన కోపం..రెండింటిమధ్య నిరుత్తురాలినైపోతూ నోట మాట కరువై ముందుకు నడిచాను.